ప్రజాశక్తి

బుధవారం 10 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మిర్చికి తెగుళ్ల బెడద

- నల్లతామర మళ్లీ విజృంభణ
- పెరిగిన తెల్లదోమ, జెమినీ వైరస్ ప్రభావం
- వాతావరణ మార్పులే కారణమంటున్న ఉద్యాన శాఖాధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బొల్లాపల్లి మండలం చక్రాయపాలెంలో మిర్చిపై తెగుళ్లు పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మిర్చి పైరుపై తెగుళ్ల దాడి కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా నల్లతామర మిర్చి పైరును తినేస్తోంది. 15 రోజులుగా మిర్చి పైరుపై నల్ల తామర పురుగు దాడి పెరిగి ఆకులు, కాండం తేడా తెలియకుండా తినేస్తున్నాయి. తెగుళ్ల నివారణకు రైతులు అధికంగా పురుగు మందులు వినియోగిస్తున్నారు. నల్లతామరతో పాటు తెల్లదోమ, జెమినీ వైరస్ కూడా అధికంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

నాలుగేళ్లుగా ఏటా నల్లతామర తెగులు వ్యాపిస్తోంది. నవంబరులో ప్రారంభమయ్యే ఈ తామర తెగులు మార్చినెల వరకు కొనసాగుతోంది. తెగుళ్ల తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో గత్యంతరం లేక పైరును పీకివేసిన సందర్భాలున్నాయి. ఈ ఏడాది గుంటూరు జిల్లాలో 8 వేల ఎకరాలలో మిర్చి సాగు చేశారు. తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోనే మిర్చి సాగు చేశారు. పల్నాడు జిల్లాలో లక్షా 10 వేల ఎకరాల్లో మిర్చి సాగైంది. 50 వేల మంది రైతులు మిర్చి సాగు చేశారని అంచనా. వీరిలో ఎక్కువ మంది కౌలు రైతులే. 2022లో పెద్ద ఎత్తున మిర్చిపై నల్లతామర రాగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఢిల్లీ నుంచి జాతీయ తెగుళ్ల నివారణ సంస్థ నుంచి పలువురు శాస్త్రవేత్తలు గుంటూరు వచ్చి గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని మిర్చి పైర్లను పరిశీలించినా ఇప్పటి వరకు తెగుళ్ల నివారణకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని రైతులు వాపోతున్నారు. ప్రతి ఏటా మిర్చిపై తామర తెగులు రావడం, రైతులకు ఖర్చులు పెరగడం పరిపాటైంది. తామర తెగులు నివారణ దాదాపు మూడు నెలల పాటు పురుగు మందులను వినియోగిస్తున్నారు. దీని వల్ల రైతులకు ఒక్కో ఎకరాకు రూ.50 వేల వరకు అదనంగా ఖర్చు అవుతోంది. మిర్చి సాగుకు ప్రతిఏటా రైతులకు ఎకరాకు రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతోంది. కేవలం పురుగుమందుల వినియోగానికి

నేటి నుండి టెట్ పరీక్షలు

గుంటూరు జిల్లాలో 5, పల్నాడు జిల్లాలో 5 కేంద్రాల్లో నిర్వహణ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

పరీక్షల నిర్వహణపై సమీక్షిస్తున్న పల్నాడు జిల్లా డిఆర్ఒ మురళి, డిఇఒ చంద్రకళ

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎపిటెట్) పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈనెల 21వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. ఇందుకోసం గుంటూరు జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు. పేరేచర్ల వద్ద యూనివర్సల్ ఇంజినీరింగ్ కాలేజిలోని ఐయాన్ డిజిటల్ జోన్‌లో, వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు విలేజి, 5వ మైలు వద్ద ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజి, గుంటూరు రూరల్, చల్లావారిపాలెంలోని క్లే క్యాంపస్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్‌లో, వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట వద్ద ఉన్న మలినేని పెరుమాళ్ళ విద్యా సంస్థల్లో, మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిల్లో పరీక్షలు నిర్వహిస్తారు. పల్నాడు జిల్లాలో నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలోని నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజి, పెట్లూరివారిపాలెంలోని ఎఎం రెడ్డి మెమోరియల్ ఇంజినీరింగ్ - టెక్నాలజీ కాలేజీ, కేసానుపల్లిలోని ఎంఎఎం మహిళా ఇంజినీరింగ్ కాలేజ్, యల్లమంద గ్రామంలోని నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ ఆటానమస్ బ్లాక్-4, జొన్నలగడ్డ గ్రామంలోని తిరుమల ఇంజినీరింగ్ కాలేజీలను సెంటర్లుగా ఎంపిక చేశారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు గుంటూరు, పల్నాడు జిల్లా విద్యాశాఖఅధికారులు సి.వి.రేణుక, ఎల్.చంద్ర కళ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయి. గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతి ఉండదని డిఇఒ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా టెట్ నిర్వహనపై డిఇఒతోపాటు ఇతర అధికారులతో పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి మురళి నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేయాలని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఇబ్బంది లేకుండా చేరుకునే విధంగా కావాల్సినన్ని బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రూ.12.29 లక్షల బయో మందులు సీజ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో పలు పార్శిల్ కార్యాలయాల్లో విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న బయో ఉత్పత్తులను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. పురుగు మందులకు సంబంధించి కొంతమంది దిగుమతిదారులు అందజేసిన బిల్లులను, అనుమతి పత్రాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రం నుండి అక్రమంగా రవాణా చేస్తున్న రూ.12.29 లక్షల విలువైన ఆరు రకాలకు చెందిన 188.8 లీటర్ల బయో ఉత్పత్తులను సీజ్ చేశారు. వీటిని మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి తరలించారు. తనిఖీల్లో గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయ ఏవో సి.హెచ్.ఆదినారాయణ, సిఐ కె.చంద్రశేఖర్, నరసరావుపేట మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

- చప్పట్లు, కేరింతలు హోరుతో అదరగొట్టిన యువజనోత్సవాలు
- పోటాపోటీగా విద్యార్థుల ప్రదర్శనలు - నేటితో ముగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల యువజనోత్సవాలు రెండోరోజైన మంగళవారం ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగాయి. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, జానపద కళారూపాలు, నాటకాలు, చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మోడ్రన్ డాన్స్, కోలాటం, హరిత సందేశాన్ని అందించిన స్కిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ఈలలు, కేకలు, చప్పట్లతో ఓపెన్

▶ 2లో

ఎఎస్ఐ శ్రీనివాసరావు బదిలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 4న గణపవరం వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటనలో ప్రధాన నిందితుడైన వెంకట నాయుడును పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అతని తండ్రి అయిన ఎఎస్ఐ ఎం.శ్రీనివాసరావును నరసరావుపేటలోని డిఎస్‌పి కార్యాలయం నుండి వెల్దుర్తి బదిలీ చేస్తూ పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. తండ్రి ప్రోత్సాహం, అండదండలతో నే వెంకట నాయుడు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ అవతారమెత్తి అక్రమ సంపాదనకు పాల్పడు తున్నట్లు ఆరోపణలున్నాయి. అయితే శ్రీనివాసరావును బదిలీ చేయడంతో సరిపెట్ట కుండా సస్పెండ్ చేయాలని మృతుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

జిజిహెచ్ వైద్య సేవలు మెరుగుపడాలి : కలెక్టర్

70వ వసంతంలోకి నాగార్జున సాగర్ ప్రాజెక్టు

పత్తి కొనుగోలులో పట్టువిడుపులుండాలి

లోపలి పేజీల్లో

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ థియేటర్ దద్దరిల్లింది. సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు. ఏకపాత్రాభినయంలో గుంటూరు జెకెసి కళాశాల విద్యార్థి నేటి భారతం, ఎఎన్‌యు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఓహో ఓహో బీమ్, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థి గాంధారి పాత్రను ప్రదర్శించారు. నాటికల్లో ఎఎన్‌యు సైన్స్ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రగతిపై, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు యమలోకం, నిర్మల కళాశాల విద్యార్థులు సోల్జర్, ఎఎన్‌యు ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులు గతం భవిష్యత్తుపై, జెకెసి కళాశాల విద్యార్థులు అమ్మాయిలపై అగత్యాలు, ఎఎన్‌యు ఆర్ట్స్ కామర్స్ కళాశాల విద్యార్థులు బ్రహ్మ చేసిన మట్టి బొమ్మ అంశాలపై నాటిక ప్రదర్శనలతో అలరించారు. యువజనోత్సవాలు బుధవారంతో ముగియనున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 11 ఔషధ పరిపాలనా భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో రూ.11.12 కోట్లతో నిర్మించిన 11 ఔషధ పరిపాలనా భవనాలు, టెస్టింగ్ ల్యాబ్‌లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. మంగళగిరిలోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ కార్యాలయాలను మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ప్రారంభమైన వాటిలో విశాఖపట్నం, శ్రీకాకుళం, అమలాపురం, నరసరావుపేట, ఒంగోలు, కావలి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లె, కర్నూలులోని పరిపాలనా కార్యాలయాలు, విశాఖ, కర్నూలు కార్యాలయాలకు అనుబంధంగా కొత్తనా నిర్మించిన ప్రాంతీయ ప్రయోగశాలలు ఉన్నాయి. ఈ పందకంజబంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ప్రయోగశాలల్లో రూ.6 కోట్లతో అత్యాధునిక పరికరాలను సమకూర్చనున్నామన్నారు. ప్రాంతీయ ల్యాబులు అందుబాటులోనికి రావడంవల్ల సేకరించిన నమూనాల పరీక్షలకు రవాణ సమయం తగ్గడమే కాకుండా కల్తీ మందులు, కాలం చెల్లిన మందుల నిరోధానికి త్వరగా చెక్ పడుతుందని చెప్పారు. విస్తృ స్థాయిలో మందుల నాణ్యతా పరీక్షలు ప్రస్తుతం రాష్ట్రంలో విజయవాడలోని ఔషధ ప్రయోగశాలలో ఏడాదికి 4వేల మందుల నమూనాల నాణ్యతను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ల్యాబ్‌ల ద్వారా మరో 3వేల మందుల నమూనాలను పెంచేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. విజయవాడలో నిర్మాణంలో ఉన్న రాష్ట్ర స్థాయి ల్యాబ్ మరో మూడునెలల్లో అందుబాటులోనికి వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల అదనంగా మరో 7,000 మందుల నమూనాల (మొత్తం 13వేలు) ను పరీక్షించేందుకు వీలుకలుగుతుందని వివరించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి మండలంలో ఒక జన ఔషధి దుకాణాన్ని ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారని చెప్పారు. ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖలో ఖాళీగా ఉన్న ఎనలిస్టులు, ఇతర పోస్టులను మెడికల్ సర్వీస్ రిక్రూటుమెంటుబోర్డు ద్వారా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కొందరు విధుల నిర్వహణలో ప్రలోభాలకు లోనవుతున్నారని తెలిసిందని, అవినీతికి పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖ డైరెక్టర్ జనరల్ గిరీశా మాట్లాడుతూ కొత్త భవనాలు వల్ల శాఖాపరమైన కార్యకలాపాలు మరింత వేగాన్ని అందుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖ డైరెక్టర్ ఎంపీఆర్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా మహోత్సవం

ప్రజాశక్తి - రెంటచింతల : విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. క్రీడల ద్వారా పట్టుదల లక్ష్యాలు సాధించే తత్వం అలబడుతుంది సెయింట్ జోసఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ గోవిందు బాలస్వామి అన్నారు. విజ్ఞాన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో హైస్కూల్ స్థాయి బాల బాలికలకు రెండవ రోజైన మంగళవారం వివిధ రకాల పోటీలను నిర్వహించారు. అండర్-17 కబడ్డీలో పిడుగురాళ్ల తిరుమల ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన బాలికలు ప్రథమస్థానం దక్కించుకోగా శిరిగిరిపాడు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల రెండవ బహుమతిని కైవశం చేసుకుంది. 100, 800 మీటర్ల పరుగు పోటీలు, చెస్, షాపుట్ పోటీలు పూర్తవ్వడంతో విజేతలకు బహుమ తులు అందచేశారు. వీరంతా జనవరిలో నిర్వహించే సెంట్రల్ పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బాల మహోత్సవం కన్వీనర్ రమేష్ నాయుడు, పీడీలు కె.మోహనకృష్ణ, సురేష్, రవి, ఓరుగంటి వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

నిర్మల పాఠశాల విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మండలంలోని ఆత్మకూరు నిర్మల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చారిటి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పప్పు ధాన్యాలు, బియ్యం, నగదు, పండ్లు మొదలైనవి అందించారు. వీటిని విజయవాడలోని మథర్ థెరిస్సా ఒల్టేజ్ హోమ్‌కు పంపించారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్సాల్ మాట్లడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమన్నారు. ప్రిన్సిపల్ సిస్టర్ జ్ఞాన సౌందరి మాట్లడుతూ మానవసేవయే మాధవసేవ అని చిన్ననాటి నుండే సేవా దృక్పథంతో మెలగాలని సూచించారు.

'తిరుమల' అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ తాటి జగదీష్ డాక్టరేట్ పట్టా సాధించారు. మంగళవారం జగదీష్ ను అభినందించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి నారాయణ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ సమతా ఆరి' పర్యవేక్షణలో చేపట్టిన సిష్టమాటిక్ ఎక్స్ట్రాక్షన్ అండ్ బరస్ట్ సస్పెక్టబులిటీ అనస్మెంట్ ఆఫ్ గ్లా లేక్స్ యూజింగ్ సాటిలైట్ ఇమేజెస్ అనే అంశంపై చేసిన పరిశోధన చేశారని చెప్పారు. డాక్టర్ జగదీష్‌ను కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు సెక్రటరీ - కరస్పాండెంట్ ట్రావెల్ సత్యనారాయణ, విభాగదిపతులు అభినందించారు.

మునిపల్లెలో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి - పొన్నూరు : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునిపల్లె గ్రామంలో పంట కోత ప్రయోగాలు మంగళవారం నిర్వహించారు. జిల్లా ఆర్థిక గణాంక అధికారి శేషశ్రీ మాట్లాడుతూ 2 పంట కోత ప్రయోగాలు నిర్వహించామని, దిగుబడులు 5x5 ప్లాట్‌లో 8.265 కేజీలు, 2లో 15.640 కేజీలు దిగుబడులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రసాద్ , ఏఈఓ ఇంటూరి శ్రీకాంత్, విఎఎ పి.మాణిక్యరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వినతి పత్రాలు అందించారు. మంగళవారం మండలంలోని ముస్సాపురం గ్రామంలో వంద రోజులు 100 గ్రామాలు ప్రజల వద్దకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ గ్రామంలో 35 దరఖాస్తులు ఇళ్ల స్థలాలు కావాలని, పెన్షన్ కావాలని 13 మంది, రోడ్లు డ్రెయినేజీ వ్యవస్థ బాగుపడాలని 8 దరఖాస్తులు, విద్యుత్ సమస్యల పరిష్కారం చేయాలని ఐదు దరఖాస్తులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సమస్యల పరిష్కరించాలని ఒక్కొక్క దరఖాస్తు అందించారు. వీటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో సాయిలీల, టిడిపి మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సొసైటీ ఛైర్మన్ ఏటుకూరి రత్నకుమార్, ముస్సాపురం నాయకులు దాసరి రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

సోనియా గాంధి 79వ పుట్టినరోజు వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్కా చంద్రపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్ అధ్యక్షత వహించారు. ఎం.వేదాద్రి, కె.ఆనంద్, జె.శేఖర్, ఎస్.మోహన్‌రావు, షేక్ చాంద్‌బాషా, కె.అంతోని, జె.పాల్‌రాజ్, షైక్ హైదర్ అలీ, మెకానిక్ శివ పాల్గొన్నారు.

మిర్చికి తెగుళ్ల బెడద

(మొదటి పేజీ తరువాయి)

అదనంగా రూ.50 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఖర్చులు పెరుగుతున్నా పంట చేతికి వచ్చే సరికి ధర లేక రైతులు అల్లాడుతున్నారు. గత సీజన్‌లో ధరలు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల తెగుళ్ల బెడద పెరిగిందని అధికారులు తెలిపారు.

లాం శాస్త్రవేత్తల పరిశీలన

ఉద్యాన శాఖ అధికారులతో కలిసి లాం పరిశోధన సంస్థ అసోసియేట్ డైరక్టర్ డాక్టర్ సి.వి.రమణ ఆధ్వర్యయంలో జిల్లా అధికారుల బృందం మంగళవారం ఫిరంగిపురం మండలం మేరికపూడి, 113 తాళ్లూరు, తక్కెళ్లపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో పర్యటించి మిర్చిపై ఉన్న వివిధ రకాల చీడపీడలను, తెగుళ్లను పరిశీలించారు. హైబ్రీడ్ వెరైటీలు సాగు చేసిన ప్రాంతాల కంటే నాటు వెరైటీలు సాగు చేసిన మిర్చి పైరుపైనే ఎక్కువగా తెగుళ్ల బెడద ఉన్నట్టు గుర్తించామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు. రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, తెల్లదోమ నివారణకు పొలం గట్లపైన, లోపల కలుపు మొక్కలు తొలగించాలని సూచించారు. తెగులు సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు పీకేసి వాటిని నాశనం చేయాలన్నారు. గ్రీజు, ఆముదం పూసిన పసుపు రంగు అట్టలను ఏర్పాటు చేయాలన్నారు. సింథటిక్ పైరీ త్రాయిడ్స్, బయోమందులను వినియోగించరాదన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు : పల్నాడు ఉద్యాన అధికారి వెంకట్రావు

నల్లతామర, తెల్లదోమ, జెమినీ వైరస్ నివారణకు రైతులకు సలహాలు, సూచనలు చేస్తున్నట్టు పల్నాడు జిల్లా ఉద్యాన శాఖాధికారి ఐ.వెంకట్రావు తెలిపారు. మంగళవారం ఆయన బొల్లాపల్లి మండలం చక్రాయపాలెంలో పర్యటించారు. మిరప పంటలో తెగుళ్ళ, చీడపీడలను అరికట్టడానికి రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. కాయకుళ్ళ తెగులు, కొమ్మ ఎండు తెగులు నివారణకు టెబికాన్‌జోల్, ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ మందులను ఎకరాకు 80 గ్రాములు పిచికారి చేయాలన్నారు. పోషక లోప సవరణకు మెగ్నీషియం సల్ఫేట్‌ను పై పిచికారి చేయాలన్నారు. తెల్ల నల్లి నివారణ కోసం డైఫెన్థయురాన్ 1.25 గ్రాములు లేదా స్పైరోమైసిఫెన్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. మిరప వైరస్ తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. నివారణకు ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పొలంలో అమర్చాలన్నారు. నల్ల తామర పురుగు నివారణకు సైయాన్ట్రనిలిప్రోల్ 240 మిల్లీ లీటర్లు ఒక ఎకరానికి లేదా ఇమిడా క్లో ప్రిడ్ 40 శాతం, ఫెప్రోనిల్ 40 శాతం, 50 గ్రాములు ఒక ఎకరానికి పిచ్చికారి చేయాలన్నారు. వైరస్ తెగులు మిరపలో వైరస్ తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది కనుక తెల్ల దోమని నివారిస్తే ఈ వైరస్ తెగులు ఉధృతిని అరికట్టవచ్చునని తెలిపారు.

12న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - పొన్నూరు

ఈనెల 12 న పొన్నూరు నియోజక వర్గ పరిధిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో వెలగ నాగేశ్వర రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పొన్నూరు నందు మెగా జాబ్ నిర్వహించడమ్ జరుగుతుందని ఎం పి డి ఓ. చంద్రశేఖర రావు తెలిపారు. కావున నిరుద్యోగులు సదరు అవకాశము ను ఉపయోగించుకోగలరు. వివరాల కొరకు కె .రాజేష్ 9908565667, కె . రామ్ చందు 9666545975 పదవ తరగతి నుండి డిగ్రీ వరకు ఐటిఐ డిప్లమా బిటెక్ ఫార్మసీ పీజీ తదితర విద్యార్హతలు ఉన్న నిరుద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యలు తెలుసుకున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి

జనసేన పార్టీ మంగళగిరి నియోజవర్గ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు తాడేపల్లి 1 వార్డ్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ ఉపాధ్యక్షులు సాదు చంద్రశేఖర్, తాడికొండ నాగు, విజయ్, క ష? , శేఖర్, రమణ, 21 వార్డు అధ్యక్షులు చక్రి, 21 వ వార్డు ఉపాధ్యక్షులు పవన్, ఎంటీఎంసీ కార్యదర్శి మేకా నాని , 19 వ వార్డు అధ్యక్షులు దినేష్ , 19వ వార్డు ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు , మళ్ళీ, ప్రశాంత్ తదితర పాల్గొన్నారు.

371 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశ క్తి- తాడేపల్లి

ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ గుర్తై, తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 371 వ రోజు చేరుకున్నాయి. దీక్షల్లో ఏనుగులసాంబశివరావు, రమాదేవి, ఈదులమూడి శారమ్మ, షైక్ జానీఈమాంభి, దర్శినాగమల్లేశ్వరి కూర్చున్నారు. దీక్షలను మొలకాశారదా, వేము రిబ్కా, ప్రారంభించారు. కార్మికనాయకులు ఎం ఆశీర్వాదం షేక్ సుభాని, తుపాకుల నాగేశ్వరావు, బూరగఅంకయ్య, డి నాగేశ్వరావు, హగ్గయ్య, కొండా, అబ్బు, సందందేవరాజు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ పై అవగాహన పెంపొందించాలి

ప్రజాశక్తి - తెనాలి

ప్రస్తుతం స్క్రబ్ టైఫస్ జ్వరాలు ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో పురపాలక సంఘ పరిధిలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ జై రామప్పల నాయుడు అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం వార్డు శానిటేషన్ సెక్రటరీస్, హెల్త్ సెక్రటరీస్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వార్డులలో శుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిశుభ్రత కారణంగా వివిధ రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, వాటిలో స్క్రబ్ టైఫస్ జ్వరం ప్రాణాంతక పరిస్థితులకు దారితీస్తుందని, చిగ్గర్ మైట్ కీటకం కుట్టడం ద్వారా జ్వరం వస్తుందన్నారు. అయితే ఇలాంటి పరిస్థితులు వార్డులలో కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని సూచించారు. జ్వర పీడితులు ఎవరున్నా ఆరోగ్య సిబ్బంది ని సంప్రదించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో ఎంహెచ్ఓ ఎం ఏసుబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. దేశానికి, కాంగ్రెస్ పార్టీకి ఆమె అందించిన నిస్వార్థ సేవలను, సమర్థ నాయకత్వాన్ని నాయకులు కొనియాడారు. పిసిసి క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ లింగం శెట్టి ఈశ్వరరావు, పార్టీ నాయకులు గడ్డం పాల్ విజయ్ కుమార్, బొట్ల బ్రహ్మయ్య, సయ్యద్ జబీలుల్లా సుధీర్, అంబటి రత్తయ్య, కిరణ్, బిళ్లా సునీల్, బోడపాటి శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి బైపాస్ లో గల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం నిర్వహించారు . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియేజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కాపు సాధికారిక జిల్లా చైర్మన్ రెమినిశెట్టి హనుమంతరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, మంగళగిరి మండల అధ్యక్షులు కుప్పకూల క ష?య్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 75వ బ్యాచ్లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష?వి, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - పెదనందిపాడు : కాకుమాను మండలంలోని బోడిపాలెం మరియు కోతివానిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి అవగాహన కల్పించటం జరిగినది. కాకుమాను మండలం లో ధాన్యం కొనుగోలుకు 5 క్లస్టర్స్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభించటం జరిగినదని, రైతులు ధాన్యం శాంపిల్ ని సమీప రైతు సేవా కేంద్రం లో తేమ శాతం చెక్ చేసుకొని, పంట అవశేషాలు కాల్చటం వలన వాతావరణం కలుషితం అవుతుం దని వాతావరణం లో వేడి పెరుగు తుంది, కనుక రైతులు పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన నేలలో పోటాష్ తదితర పోషకాలు లభ్యత పెరుగుతుందని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో ర్యాష్ డ్రైవింగ్‌పై కేసు

ప్రజాశక్తి - తెనాలి

ఆటోల ర్యాష్ డ్రైవింగ్ పై త్రీ టౌన్ పోలీసులు సోమవారం రాత్రి కేసులు నమోదు చేశారు. వాహనాల తనిఖీలలో భాగంగా ఆటోలను ర్యాష్ గా నడపటాన్ని గుర్తించారు. మొత్తం ఐదు కేసులు నమోదు చేశారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అధిక స్పీడుతో వాహనాలను నడపటం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం నేరమని వివరించారు.

రైలు దిగబోయిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎక్స్ప్రెస్ రైలు దిగే క్రమంలో అదుపు తప్పి ఇనుప రాడ్ మీద పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సత్తెనపల్లి రైల్వే స్టేషన్లో మంగళవారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా ఫిరంగిపురంకు చెందిన యద్దనపల్లి సింగరయ్య (50) మృతి చెందాడు. సిగరయ్య రెంటచింతల సెయింట్ జోసఫ్ హైస్కూల్లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ప్రతి రోజు రైల్లో నడికూడి వరకు వెళ్లి అక్కడ నుండి మాచర్ల ప్యాసింజర్‌కు వెళ్లి వేస్తుంటాడు. సత్తెనపల్లి వచ్చేందుకు నడికూడిలో శబరి ఎక్స్ప్రెస్ ఎక్కారు. సత్తెనపల్లి రైల్వే స్టేషన్లో రైలు ఆగుతుండగా ప్లాట్ ఫామ్ వైపు కాకుండా రెండు వైపు దిగాడు. ప్రమాద శాత్తు ఇనుప రాడ్ పై పడి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడే ఉన్న రైల్వే పోలీసులు హుటాహుటిన ఆటోలో సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కొంతసేపటికే మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళవారం రాత్రి ప్యారి కంపెనీ ఆవరణలో కత్తి కృష్ణ కుమారి, కత్తి మైనర్ లకు చెందిన రెండు పోర్షన్ల పూరిల్లు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులతో పాటు మొత్తం బూడిద అయిపోయాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న గ్యాస్ బండను బయటపడేయడంతో పెను ప్రమాదం తప్పింది. మంగళగిరి నుంచి అగ్నిమాపక శకటం వచ్చి మంటలను ఆర్పి వేసింది. ఎమ్మార్వో డి సీతారామయ్య ఆదేశాల మేరకు ఆర్ఐ కె వేదాంతరావు బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వం వైపు నుండి బుధవారం నిత్యవసరాలు అందజేస్తామని చెప్పారు. అగ్ని ప్రమాద విషయం తెలిసిన వెంటనే సిపిఎం నాయకులు డి శ్రీనివాసకుమారి, డివెంకటరెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, బి గోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు ఎం అంజిరెడ్డి, ఎం శ్రావణ్ ఎం శ్రావణ్, జె కృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బాధితులని పరామర్శించారు. ప్రభుత్వం నిరుపేదలైన కుటుంబానికి ఆర్థిక సాయం అందించి సాయపడాలని కోరారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
H.M.O.P.158/2025

మేఘవత్ కనకయ్య నాయక్. ...పిటిషనర్

అండ్

మేఘవత్. మోనిక బాయి. D/o. వడితే.శ్రీనునాయక్. బుద్ధుడు బొమ్మ సెంటర్ దగ్గర, సత్తెనపల్లి పోస్ట్, మండలం, పల్నాడు జిల్లా ....రెస్పాండెంట్

ఈ నెంబర్ అమలు దరఖాస్తులో రెస్పాండెంట్ తాలూకా పలు పర్యాయాలు నోటీసులు పంపిన తీసుకోనందున పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారి ఎదుట 17-12-2025 తేదీన ఉదయం 10:30 నిమిషాలకు హాజరు కావలసిందిగా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు.

వాయిదా తేదీ.17-12-2025 ఉదయం 10:30 నిమిషములకు

By court order
Shaik.ALi BASHA
M.A,L.L.B,L.L.M,B.Ed,
Advocate for petitioner
Narasaraopet.
cell.No.9985756998

నోటీసు
మహారాజశ్రీ నర్సరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P 56/2023

Between:

గొర్రె కళ్యాణ్ ...పిటిషనరు

వర్సెస్

వేముల రమేష్ వగైరాలు ...రెస్పాండెంట్లు

To,

R6: Yendeti Pavan Kumar,
S/o. Not Known, Lakshmipuram,
Simhachalam Road, Visakhapatnam, Cell No.9989481147, Visakhapatnam JCJC

పై నెంబరు పిటిషనులో పిటిషనరు పిటిషను దాఖలు చేయగా 6వ రెస్పాండెంటుకి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను గ్రామంలోనే వుండి తీసుకొనని కారణంగా మీకు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు నిమిత్తం ది.16-12-2025వ తేదీకి వాయిదా వేసినారు. గాన ఆరోజున మీరు ఉదయం 10-30 ని॥లకు పై కోరు వారి ఎదుట స్వయంగా కాని, అడ్వకేట్ గారి ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా: 16-12-2025

పి.హరనాధబాబు,
బి.సలీం, అడ్వకేట్స్,
అరండల్‌పేట, నరసరావుపేట.

ప్రకటన

గుంటూరు సిటి, యస్.వి.యన్ కాలనీ, 4వ లైను, డోరు నెం.1-32-47, బత్తలపల్లి వెంకటరెడ్డి గారి కుమారుడు బత్తలపల్లి రవీంద్రారెడ్డి గారి స్థలము పెదపలకలూరు గ్రామ గుంటూరు మున్సిపల్ పరిధిలోని డి.నెం.561.3081/2014 ఎస్.బి.ఐ బ్యాంకు దగ్గరలోని చ.గ.242 స్థలము అమ్మకానికి పెట్టినారు. ఈ స్థలము మేము కొనుటకు నిర్ణయించినాము. దీని గురించి ఏవరికైన అభ్యంతరాలు ఉంటే ఒక వారము లోపల తెలియజేయవలసిందిగా పత్రికా ముఖముగా తెలియజేయుచున్నాము.

ఇట్లు
షేక్ సలావుద్దీన్, తండ్రి షేక్ జానిబాషా,
సెల్ నెం.9986834827, 9398111525.

PUBLIC NOTICE

The public in general are hereby informed that my client□s Smt Ammireddy Anjali w/o Late Durga Reddy, resident of 4-431/1 at Vinukonda Municipality, Palnadu District. Natural Guardian and Representative of Master Ammireddy Venkata Naga Bhavadeep Reddy (minor) are the absolute owners and peaceful possessors of the House Bearing No. 4-431/1 at Vinukonda Municipality, Palnadu District. Smt Ammireddy Subbulu who is the Owner and possessor of the Property bearing no 4-432/1 admeasuring 8.40 cents or 98.01 sq yards situated at Vinukonda Municipality vide document bearing No 14284/2022 dated 04-11-2022 has executed a Family settlement Deed on 2-06-2025 in favour of Master Ammireddy Venkata Naga Bhavadeep Reddy (minor), and delivered the Possession and handed over all the original documents and other Link documents pertaining to the property to Smt Ammireddy Anjali as a natural Guardian and her son and they are staying in the said premises. Hence public in General are hereby cautioned not to entertain or deal with any persons / person in respect of the above subject property, and any acts, transactions or any claims shall be treated as not binding on my clients.

Dt. 10-12-2025

Dr. A.Vijay Saradhi. ADVOCATE
H.No. 16-2-146/5/B/503, Parimala Vihar, Dayanand Nagar, Malakpet, Hyderabad
Cell No.9000933945
vsaslampally@gmail.com

WANTED

ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled & Un Skilled అభ్యర్థులు కావలెను.

QUALIFICATIONS

High Skilled : Diploma EEE
Skilled : ITI Electricals
Un Skilled : 10th Class
OC అభ్యర్థులకు 60% Marks,
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks
ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము జరుగును.
ఆసక్తిగల అభ్యర్థులు 15 రోజులలోపు సంప్రదించ గలరు.

S&S ELECTRICALS
GANAPAVARAM.
72076 65066

డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా అమరావతి మండలం నెమలికల్లు గ్రామ వాస్తవ్యులు ఈపూరి సాంబిరెడ్డి రెడ్డి వారి కుమారులు శివనాగిరెడ్డి , సుబ్బారెడ్డి మా తండ్రి గారి పేరు మీద ఉన్న నెమలికల్లు గ్రామ రెవెన్యూ కు సంబంధించిన సర్వే నెంబర్ 17-D లో ఉన్న 1.40 సెంట్ల భూ దస్తావేజులు డాక్యుమెంట్ నెంబర్ 113/1977 రిజిస్ట్రేషన్ నెంబర్ 08-03-1977 అమరావతి సబ్ రిజిస్ట్రార్లు లో రిజిస్టర్ ఐనా డాక్యుమెంట్ జిరాక్స్ సెంటర్ వద్ద పోవడం జరిగింది వాటిని నేను తిరిగి పొందుటలో నాకు తోడ్పడ వలసినదిగా కోరుతున్నాను.

WANTED

ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled (Telecom), Un Skilled & Gangmen అభ్యర్థులు కావలెను.

QUALIFICATIONS

High Skilled : Diploma EEE,
Skilled : ITI Electricals, ECE
Un Skilled : 10th Class,
Gangmen: 10th Class, 132KV, 220KV, 400KV టవర్స్ ఎక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి.
OC అభ్యర్థులకు 60% Marks,
Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks,
Age : 18 to 40 years.
ఆసక్తిగల అభ్యర్థులు 15 రోజులలోపు సంప్రదించ గలరు.

S.V. RAMANA REDDY
H.No. 87/508-5, Sree Nagar Colony, B.Camp. KURNOOL.
99635 11234

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. 197/2024

బిట్వీన్:

కడియం లక్ష్మీ నరసమ్మ మరియు ఇతరులు ..వాదులు

మరియు

కడియం శ్రీనివాసరావు మరియు 10 ఇతరులు .. ప్రతివాదులు

టు

ప్రతివాది నెం. 1: కడియం శ్రీనివాసరావు తండ్రి సోమయ్య (లేటు), హిందూ, 40 సం॥ వయస్సు, నివాసం. వై.యస్.ఆర్ కాలనీ, తాడేపల్లి గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావా ఆస్తి భాగపంపిణి కొరకు దాఖలు చేసియున్నారు. సివిల్ దావాలో మీరు ప్రతివాది నెం.1 అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయాలు సమన్లు పంపిననూ మీరు ముట్టనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయ డమైనది. పైనెంబరు దావా వాయిదా ది. 30-12-2025న అయివున్నది. కావున పై తెలిపిన తేదీన మీరు పై కోర్టుకు వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా లేక ప్లీడరుగారి ద్వారా పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(కోర్టు వారి ఆర్డర్ తో)

వాయిదా తేదీ: 30-12-2025.

సం/- శివరాజు శ్రీనివాసరావు
వాదుల తరపు న్యాయవాది
గుంటూరు. సెల్ : 8008499107

పత్తి కొనుగోలులో పట్టువిడుపులుండాలి

- నిబంధనల పేరుతో రైతులను వెనక్కు పంపడం న్యాయం కాదు
- గణపవరం కొనుగోలు కేంద్రంలో అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట, నాదెండ్ల

పత్తిని కష్టపడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే దాన్ని నిబంధనల పేరుతో వెనక్కు పంపడం న్యాయం కాదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాణ్యత తక్కువగా ఉన్న పంటకూ ధర నిర్ణయించి కొనాలని కోరారు. నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్‌లో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోల కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. పట్టువిడుపులు ప్రదర్శించి రైతులకు న్యాయం చేయాలన్నారు. పత్తిని బోరాల్లో కాకుండా లూజ్‌గా తేవాలనే నిబంధనను తొలగించాలని ఆదేశించారు. తుపాను, వర్షాల వల్ల నాణ్యత తగ్గిందని, బాగోలేని పత్తిని తీసేసి మంచిపత్తికే తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. అయితే నిబంధనలు అంగీకరించవంటూ బయ్యర్లు చెబుతున్నారని, దీనిపై తాను జిల్లా కలెక్టర్‌తో మట్లాడగా కొనుగోల చేసేలా వారికి సూచించారని చెప్పారు. ఇక్కడి సమస్యలపై సిఎం, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. 30 శాతం కొనుగోళ్ల పరిమితిని పెంచితే 1200 క్వింటాళ్లు కొనొచ్చని, నియోజకవర్గంలోని ఐదు కేంద్రాల్లో రోజుకు 6 వేల క్వింటాళ్లను కొనొచ్చని, కాని ఇప్పటి వరకు మొత్తంగా 40 వేల క్వింటాళ్లే కొన్నారని అన్నారు. ప్రస్తుతం మూడ్రోజులుగా ఉన్న కొనుగోళ్లను 5 రోజులకు పెంచేందుకు సిసిఐ అధికారులు అంగీకరించారన్నారు. పరిశీలనలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.రాజా రమేష్, టిడిపి నాయకులు ఎన్.సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, ఎం.వీరారెడ్డి, టి.సుబ్బారావు, ఎన్.హరిబాబు, ఎ.సోంబాబు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుపై ఫిర్యాదు

స్థానిక సిఆర్ క్లబ్ రోడ్డు ప్రాంతంలోని వెంకట భాగ్యలక్ష్మి రైస్ ప్రొడ్యూసర్స్ మిల్లు నుండి నిత్యం వచ్చే దుమ్మతో స్థానికులు ఊపిరి తిత్తులకు సంబంధిచిన వ్యాధులకు గురవుతున్నారని పలువురు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ఫిర్యాదు చేశారు. పరిశీలించి చర్యలు తీసుకంటామని ఎమ్మెల్యే చెప్పారు.

తేమ శాతం 17 దాటనివ్వొద్దు : ఏవో

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి మంగళవారం సందర్శించారు. అక్కడే ధాన్యం ఆరబెట్టుకున్న రైతులను కలిసి మాట్లాడారు. మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, తేమశాతం 17 దాటకుండా చూసుకోవాలని సూచించారు. 'ఎ' గ్రేడ్ రకం బస్తాకు (75 కేజీలు) రూ.1792, క్వింటాళ్‌కు రూ.2389 మద్దఉ ధర, సాధారణ రకమైతే బస్తాకు రూ.1777, క్వింటాళ్‌కు రూ.2369గా ప్రభుత్వం ప్రకటించినట్లు చెప్పారు. ఈ-క్రాప్‌లో నమోదైన రైతులందరి పంటను కొంటామన్నారు. అమ్ముకోవాల్సిన రైతులు రైతుసేవ కేంద్రంలో విఎఎ ద్వారా లేదా వాట్సప్ యాప్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చని అన్నారు. ధాన్యాన్ని పరిశీలించడానికి రైతుసేవ కేంద్రం సిబ్బంది పొలం వద్దకే వస్తారని, అమ్మిన రైతుల ఖాతాల్లో 24 గంటల్లో డబ్బులు జమవుతాయని చెప్పారు. గోనె సంచులు, హమాలీలు, రవాణాను రైతులే ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ డబ్బులను నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తారన్నారు. ధాన్యం విక్రయంలో ఇబ్బందులుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967ను సంప్రదించాలని సూచించారు.

నష్టం చేసే విత్తన చట్టం ప్రతులు దహనం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని నార్నెపాడులో విత్తన చట్టం ప్రతులను మంగళవారం దహనం చేశారు. సర్పంచ్ కూరపాటి ప్రభాకర్, నాయకులు డి.అప్పారావు, టి.మస్తాన్‌రావు, ఎం.నాగేశ్వర రావు, ఐ.పెద్దిరెడ్డి, సాంబశివరావు, ప్రకాశరావు పాల్గొన్నారు.

చిలకలూరిపేట నుండే పోటీ చేస్తాం : రజిని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను చేపట్టినట్లు మాజీ మంత్రి విడదల రజిని చెప్పారు. తన నివాసంలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 64,511 సంతకాలు సేకరిస్తామని, జిల్లా కలెక్టరేట్‌లోనూ వినతులు ఇస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, పోలీసుల కుటుంబీకులు నిందితులైతే చర్యల్లో నిర్లక్ష్యం కనిపిస్తోందని అన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను ఇక్కడే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ ఎన్.ఆనంద్‌కుమార్‌కు మున్సిపల్ కార్మికులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, పెరిగిన నిత్యావసర ధరకు అనుగుణంగా జీతాలు పెంచాలని, పట్టణ జనాభా పెరుగుదల నేపథ్యంలో కార్మికుల సంఖ్యనూ పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ పెద్దవెంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.

పొక్లెయినర్‌పై మట్టి గడ్డలు - డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - నకరికల్లు

పొక్లెయినర్‌పై మట్టిగడ్డ విరిగిపడడంతో డ్రైవర్ చేతులు విరిగిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన హుస్సేన్ ప్రొక్లెయినర్ డ్రైవర్‌గా త్రిపురాపురం వద్ద కొండల్లో మైనింగ్ పని చేస్తున్నాడు. గత ఆదివారం రాత్రి 11:30 గంటల సమయంలో మట్టి తవ్వుతుండగా పైనున్న మట్టి గడ్డలు విరిగి పొక్లెయినర్‌పై పడటంతో అందులో ఉన్న హుస్సేన్ కు ప్రాణాపాయం తప్పి చెయ్యి ఇరిగింది. ఒకచోట అనుమతులు తీసుకుని మరోచోట ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు మైనింగ్ చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని లీజుకిచ్చిన వివరాలూ పూర్తిగా తెలియరావడం లేదు. ఇలాగైతే త్వరలోనే త్రిపురాపురం కొండలు కరిగిపోతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆదానీ స్మార్ట్ మీటర్లను పెట్టేందుకు చర్యలు : ఇఇ

ప్రజాశక్తి - మాచర్ల

అదానీ స్మార్టు మీటర్లను మార్చేందుకు చర్యలు చేపడుతున్నామని, వినియోగదారుల నుండి సమస్యలు రాకుండా వారికి నచ్చజెప్పి మీటర్లను మారుస్తామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సింగయ్య తెలిపారు.గురజాల, మాచర్ల డివజన్ల పరిధిలోని అధికారులు, సిబ్బందితో స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన మంగళవారం సమీక్షించారు. మాచర్ల విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ పరిధిలో విద్యుత్ బకాయిలు అధికంగా వున్నాయని వసూళ్ల కసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. సోలార్ యూనిట్లపై వినియోగదారులను చైతన్యం కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. నెలకు 60పైగా యూనిట్లు పెట్టుకొనేటట్లు చేయాల్సి వుండగా ప్రస్తుతం సగం మాత్రమే అవుతున్నాయని చెప్పారు. విద్యుత్ సర్వీస్సులకు వినియోగదారుల ఆధార్‌నెంబర్లలు సరిపోలటంలేదని, వీటిని సరిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కేంద్రం నుండి సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఏడీఈ రామయ్య, మండలాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని సహకార సంఘం ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు సహకార సంఘం ఉద్యోగులు జెఎసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ మేరకు జిడిసిసిబి మేనేజర్ కరుణాకర్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ కొండలు, నరసింహారావుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 36ను వెంటనే అమలుచేయాలని, పెండింగ్‌లో వున్న వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ రూ.2 లక్షల కంటే పెంచాలని, చట్ట ప్రకారం గ్రాట్యుటీని చెల్లించాలని కోరారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఉద్యోగులకు రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి, ఉద్యోగి సర్వీస్‌లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి రూ.20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పిఎసిఎస్ మాచర్ల, సిరిగిరిపాడు, కండ్లకుంట, దుర్గి, పాలువాయి, మంచి. మంచికల్లుకు చెందిన చెన్నయ్య, రామకృష్ణ, ఎస్.బ్రహ్మేశ్వరరావు, రాజసాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై ఫిర్యాదులొస్తున్నాయ్ : ఎంపిడిఒ

ప్రజాశక్తి - దుర్గి : సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సచివాలయం ఉద్యోగులు, సెక్రటరీలతో ఎంపిడిఒ సుగుణ తన కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. పలు రకాల సమగ్ర సర్వేలు ఎంత వరకు పూర్తి చేశారో అడిగారు. సచివాలయ ఉద్యోగులు సమయం పాలన పాటించడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. సర్వే విషయంలో అశ్రద్ధ చేస్తే మెమోలు జారీ చేయాలని ఇఒపిఆర్‌డి రాజును ఆదేశించారు.

సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు కొమెరపూడి జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అండర్-19 జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని కొమెరపూడి జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల బాపట్ల జిల్లా మోదుకూరు జెడ్‌పి పాఠశాలలో జరిగిన పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జుట్టు ప్రథమ స్థానం సాధించగా ఈ పోటీల్లో కొమెరపూడి విద్యార్థులు 10 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన టి.సుధీర్, ఎం.ఆషాను జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. వీరు వచ్చేనెల 29 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని హెచ్‌ఎం బి.విజయ మంగళవారం తెలిపారు. విద్యార్థులను, వీరికి శిక్షణిచ్చిన పిఇటి యు.సుబ్బారావు హెచ్‌ఎంతోపాటు ఎస్ఎంసీ చైర్మన్ జానీబాష, ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

కరాటే జాతీయస్థాయి పోటీల్లో ఎంఎఎం లా కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గుంటూరులోని ఎన్టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7న జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో తమ కళాశాలలో న్యాయ విద్యను రెండో సంవత్సరం అభ్యసిస్తున్న రమావత్ అనీల్ ప్రథమ స్థానం సాధించాడని ఎంఎఎం కళాశాలల చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ మంగళవారం తెలిపారు. అనీల్‌ను కాలేజీ యాజమాన్యంతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ కె.వీరబ్రహ్మం, అధ్యాపకులు అభినందించారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
బుధవారం 10 డిసెంబర్ 2025

ఆరో రోజుకు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ధర్నా

ప్రజాశక్తి -మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రావలసిన 100శాతం రాయితీలను విడుదల చేయాలంటూ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమం మంగళవారం నాటికి ఆరో రోజు చేరింది. మంగళగిరి ఏపీఐఐసీసీ భవనం గేటు వద్ద ఈ ధర్నా కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రావలసిన పారిశ్రామికవేత్తల రాయితీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8000 మందికి 500 కోట్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. మెగా పరిశ్రమలకు వందల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని వారి విమర్శించారు. ఎస్సీ ఎస్టీలకు 90 శాతం నిధులు కూడా విడుదల చేయలేదని అన్నారు. అప్పటివరకు ఇక్కడే కూర్చుంటామని బీస్మించి కూర్చున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు అన్ని జిల్లాల నుండి తరలివచ్చారు. సోమవారం ఏపీఐఐసీసీ అడిషనల్ డైరెక్టర్ రామలింగ రాజుకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఇంతవరకు సమాధానం చెప్పలేదని వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ నాయకులు ఆనర్ బాబు, రాజశేఖర్, కే సత్యనారాయణ, కే సత్య, నాగలక్ష్మి, మేరీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఐ నాయకులు, జై భీమ్ పార్టీ నాయకులు ధర్నా చేస్తున్న శిబిరం దగ్గరకు వచ్చి మద్దతు తెలియజేసి మాట్లాడారు.

ఏపీఐఐసీసీ భవనం గేటు వద్ద ధర్నా చేస్తున్న పారిశ్రామికవేత్తలు

హిందీ భాషను అందరూ నేర్చుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ అనుసంధాన భాష హిందీ విద్యార్థి దశలో నేర్చుకుంటే దేశం మొత్తంలో ఎక్కడైనా రాణించవచ్చని వార్ధ హిందీ విశ్వవిద్యాలయం ఉభయ తెలుగు రాష్ట్రాల బాధ్యులు కోట ప్రసాద్ అన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు హిందీ భాష ఫండమెంటల్ గ్రామర్ 4 రోజుల వర్క్‌షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 17 హిందీ విశ్వవిద్యాలయాలు ఉంటే వార్ధ విశ్వవిద్యాలయం అతిపెద్దదిగా యూజీసీ గుర్తింపు పొందిందన్నారు. మాతభాష బాగా నేర్చుకున్న వారికి హిందీ నేర్చుకోవటం సులభం అవుతుందన్నారు. హైస్కూల్ స్థాయిలో వార్ధా విశ్వవిద్యాలయం సర్టిఫికెట్ డిప్లమో డిగ్రీ కోర్సులు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రత్యేక మ్యాడ్యూల్స్ రూపొందించుకోవడంతో పాటు అబాకస్, వేదిక్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో ప్రత్యేక శిక్షణ ద్వారా ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హిందీ ప్రచారక్ బదరీ నారాయణ, పాఠశాల డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమీషన్ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని 15న ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

వ్యాపారం ముసుగులో దళిత మిర్చి రైతు నన్నం కోటేశ్వరరావు ని మోసం చేసిన శ్రీ విజయనాగమల్లేశ్వరి ట్రేడర్స్ మిర్చి కమిషన్ ఏజెంట్లు వంగా భీమ శంకర్‌రావు, గూడపాటి సుబ్బారావుపై 420, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి కోరారు. 15న కలెక్టరేట్ వద్ద ధర్నాకు సంబంధిం చిన కరపత్రాలను మంగళవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కొండారెడ్డి మాట్లాడుతూ ఏటుకూరు రోడ్డు, చాకలి కుంట, గాంధీ నగర్‌కు చెందిన నన్నం కోటేశ్వరరావు గతంలో గుడ్డిప్రత్తి వ్యాపారం చేసుకొని జీవించేవాడని, ఆ వ్యాపారం సరిగా నడవకపోవడంతో తనకు తెలిసిన ముఠామేస్త్రి వెంకటేశ్వరరావు ద్వారా భీమశంక రరావు, సుబ్బారావులను కలిశారన్నారు. మిర్చి వ్యాపారంలో బాగా లాభాలు వస్తాయని నమ్మించి కోటేశ్వరరావును నుండి రూ.14 లక్షలు తీసుకున్నారన్నారు. కోటేశ్వరరావు పేరుతోనే సరుకు కొనుగోలు చేసి, అతనికి సంబంధం లేకుండానే 2023 మే 14న ధనలక్ష్మి, విజయమాధవి కోల్డ్ స్టోరేజిలో సరుకు నిల్వ చేశారని, తర్వాత ఆ మిర్చిని అమ్ముకొని సొమ్ము చేసు కున్నా రన్నారు. శంకర్రావు, సుబ్బారావుల మోసాలను గ్రహించిన కోటేశ్వరరావు రెండు నెల్ల క్రితం ఎస్పీకి ఫిర్యాదు చేశాడన్నారు. నిందితులపై కేసు నమోదు చేయాల్సిన లాలాపేట పోలీసులు అధికార పార్టీ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. బాధితు డైన కోటేశ్వరరావును పదే, పదే స్టేషన్‌కు పిలిపించి సమస్య పరిష్కరించబడినట్లు సంతకం చేయాలని బెదిరిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నిందితులపై చర్యలు తీసుకోవాలని, కోటేశ్వరరావుకు న్యాయం చేయాలని 15న కలెక్టరేట్ వద్ద దర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్.పోతురాజు, మిక్కిలి రాజశేఖర్ కె.కృష్ణ, ఎన్. నీలాంబరం, బి.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

21 నుండి మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - మంగళగిరి

జనవరి 23న రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో డిసెంబర్ 21 తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌కు 128 క్రికెట్ జట్లు నమోదు చేసుకోగా ఆ జట్లకు మంగళగిరి నియోజకవర్గం టీడీపీ కార్యాలయం లో మంగళవారం సాయంత్రం మొదటి రౌండ్ డ్రా తీసి పోటీ పడనున్న జట్ల యొక్క వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హెూటల్ డి డేవ్, మెడ్ స్టార్ హాస్పటల్స్ తాడేపల్లి, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి

కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్ అలాగే ఫైనాల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నట్లు తెలిపారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు నందం అబద్దయ్య సూచించారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తెనాలి

సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నందివెలుగులో ఇంటింటికి తిరుగుతూ కార్మికులకు, రైతులను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను వివరించడం జరిగింది. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశాయని అన్నారు. ఈ విధానాలపై చర్చించేందుకు, భవిష్యత్ పోరాటాలు రూపొందించేందుకు విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభల సందరరేగా జనవరి 4న జరిగే బహిరంగ సభలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఏవియన్ కుమారి, నాయకులు విమల, నాగజ్యోతి, కళ్యాణి, నవ్య, రాజకుమారి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : సిఐటియు అఖిలభారత మహాసభలు ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా కార్మిక వర్గం కదలిరావాలని సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తూరు ఏరియాలో మహాసభ కోసం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు, శాఖ కార్యదర్శి మోదుగుల శ్రీనివాస్ రెడ్డి, దొంతి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, బొజ్జ సుబ్బా రావు, డోకుపర్తి యోహాను, బుర్ర ముక్కు గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

భూసారాన్ని కాపాడుకోవాలి : ఏవో

ప్రజాశక్తి - దుగ్గిరాల

నేలలో ఉండే సారవంతమైన పోషక శక్తి కాపాడుకోవడం ఎంతో అవసరమని దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి మరియు తెనాలి ఇన్చార్జి ఏ డి ఏ ఆర్ విజయ్ బాబు తెలి పారు. రసాయనిక ఎరువులు ఎక్కువగా అవసరమైన పంటలకు బదులు

వివరాలు తెలుపుతున్న ఆర్ విజయబాబు

ప్రకృ తి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడినిచ్చే పంటలకు ప్రాధాన్యత నిచ్చి భూసారాన్ని కాపాడుకుంటూ రాబోయే తరానికి ఆరోగ్యంవంతమైన భూమిని అందించవలసిన అవసరము ఎంతైనా ఉన్నదన్నారు. మన పూర్వీకులు సేంద్రియ ఎరువులైన పచ్చి రొట్ట పిల్లి పెసర పశువుల ద్వారా లభించే సహజ ఎరువు ద్వారా భూమిలోని సారాన్ని సంరక్షించుకుంటూ వచ్చారని తెలిపారు. రాబోయే రబిలో రసాయనిక ఎరువులు ఎక్కువగా అవసరమైన మొక్కజొన్న జొన్న పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన మినుము పెసర (అపరాల) సాగు చేపట్టాలని రైతులకు సలహా నిచ్చారు. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వలన పంట భూమిలోని పోషకాలు తీసుకోవడం వలన భూమిలో వాటి లోపం ఏర్పడుతుందన్నారు. అపరాల సాగుకు నీటి తడిపులు తక్కువ పురుగుమందులు కూలీల ఖర్చుతో పాటు వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. రసాయ నిక ఎరువులు అధికంగా వాడటం వలన భూసారం తగ్గటం వలన పంట దిగుబడి తగ్గుతుందని పంటలో సారం తగ్గి పైరు చీడపీడల బారిన పడుతుందన్నారు. ఇటీవల కాలంలో మొక్కజొన్న జొన్న పంటలపై గులాబీ పురుగు కాండం తొలిచే పురుగు కత్తెర పురుగు బొగ్గు కళ్ళ తెగులు అధికంగా వ్యాప్తి చెందుతుందన్నారు. చీడపీడలను తట్టుకొని అధికంగా దిగుబడినిచ్చే అపరాల సాగుకు ఒక్క నీటి తడుపు సరిపోతుందన్నారు. భూమి భౌగోళిక రసాయనిక పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు ప్రభుత్వం మినుముకు రూ.7800 పెసరకు రూ.8768 మద్దతు ధర ప్రకటించి ఉందన్నారు. తక్కువ ఖర్చు అధిక లాభాలు పెంచే అపరాల సాగు చేపట్టాలని రైతులకు సలహానిచ్చారు. జాతీయ ఆహార భద్రత మిషన్ స్కీమ్ లో భాగంగా మండలంలోని రైతు సేవ కేంద్రాల ద్వారా విబిఎన్ 8 విబిఎన్ 9 రకాల అపరాల చిరు సంచులను రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ రకాల సాగును చేపట్టినట్లయితే అధిక లాభాలు పొందడంతో పాటు భూమిలోని సారాన్ని కాపాడుకోవచ్చునన్నారు.

మాట్లాడుతున్న రమణ

12న కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ పిలుపునిచ్చారు. యూనియన్ గుంటూరు ప్రాజెక్ట్ సమావేశంలో మంగళవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ, ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు అధునాతన సెల్‌ఫోన్లు ఇస్తామని చెబుతున్నా ఇవ్వట్లేదన్నారు. జీతాలు పెంచి ఆరేళ్ల అయ్యిందని, ఈ కాలంలో నిత్యావసర సరుకులు అనేక రెట్లు పెరిగాయని, జీతాలు సరిపోక ఇబ్బంది పడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావట్లేదని, సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.యూనియన్ నగర కార్యదర్శి ఎస్.కె. అస్మత్‌తార మాట్లాడుతూ ప్రాజెక్టులోని వర్కర్, హెల్పర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సెక్టార్ మీటింగ్‌లకు వెళ్లినప్పుడు టిఎ, డిఎ ఇవ్వాలని జీవోలు ఉన్న అమలు చేయట్లేదన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి జరిగే ధర్నాలో అంగన్‌వాడీలు అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో, చిన్న వెంకాయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలో గల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పాత మంగళగిరి 15వ సచివాలయం వద్ద ధర్నా చేసి సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మున్నంగి చలపతి రావు, సాధన కమిటీ కన్వీనర్ ఎస్ కోటేశ్వరావు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు రూరల్‌కార్యదర్శి ఎం దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం ఆశాడే సందర్భంగా కాజ పిహెచ్‌సి సెంటర్‌లో ఆశ వర్కర్స విస్తృత సమావేశం సిహెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో దుర్గారావు మాట్లాడుతు గత అనేక సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అంది స్తున్న ఆశాలకు చట్టబద్ధమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు లేక అనా రోగ్య సమస్యలతో మరణించిన వారికి గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. లేబర్క ఓడ్‌లను రద్దుచేసి కనీస వేతనం అడిగే హక్కు లేకుండా సమ్మె చేసే హక్కు లేకుండా యూనియన్ పెట్టుకునే హక్కులు లేకుండా చేసే ఈ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం ఆపాలని తదితర డిమాండ్లతో ఈ నెల డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖ పట్నంలో జరిగే అఖిల భారత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాలుగో తేదీన జరిగే బహిరంగ సభకు కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. అనంతరం కాజా చినకాకాని పిహెచ్‌సి కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్ ధనలక్ష్మి, డి రజిని ఉపాధ్యక్షురాలుగా ఎ ఉమామహేశ్వరి సహాయ కార్యదర్శిగా కుమారి కోశాధికారిగా ఎన్ రమాదేవి కమిటీ సభ్యులును ఎన్నుకున్నారు.

హైలెవెల్ బ్రిడ్జి పనులకు జీవీ పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ

అందుగుల కొత్తపాలెం వద్ద రూ.15.83 కోట్లతో నిర్మిస్తున్న హైలెవెల్ బ్రిడ్జి పనులను చీఫ్‌విప్ జీవీ అంజనేయులు మంగళవారం పరిశీలించారు. అందుగుల కొత్తపాలెం, పాత నాగిరెడ్డిపల్లె మధ్య ఉన్న బ్రిడ్జితో పాటు పువ్వాడ వద్ద నిర్మిస్తున్న మరో బ్రిడ్జితో ప్రకాశం, పల్నాడు జిల్లా అనుసంధానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించండి

శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. అసాంఘిక శక్తుల్ని ఉపేక్షించవద్దని, గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించారు. వినుకొండ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ల సీఐలు ప్రభాకర్, బ్రహ్మయ్యతో జీవీ ఆంజనేయులు సమావేశమయ్యారు. మహిళల భద్రత విషయంలో వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాట్లు చేయాలని, గ్రామాల్లో చిన్న గొడవలు, వాగ్వాదాలు పెద్ద సమస్యలకు దారితీయకుండా చూడాలని చెప్పారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.

డిప్యూటీ సిఎంకు ఎమ్మెల్యే కన్నా కృతజ్ఞతలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఆరు ప్రధాన రోడ్ల అభివృద్ధికి రూ.9.66 కోట్ల ఏపీ ఆర్ఆర్ఎస్‌పి నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు.

కలెక్టర్‌తో సమావేశం

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. స్థానిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు ఉన్నారు.

మృతుని కుటుబానికి సాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన టిడిపి కార్యకర్త వనపర్తి సుభోజి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని టిడిపి జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ మంగళవారం అందించారు. బొంతలు కొట్టుకొని జీవనం సాగిస్తున్న సుభోజి ఆరోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని రమేష్ పరామర్శించారు. సుభోజి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వి.అప్పారావు, మాజీ ఎంపీపీ జి.బాబురావు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం ఆధ్వర్యంలో సంజీవ నగర్‌లోని ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లును మంగళవారం పంపిణీ చేశారు. రొటేరియన్ టి.భూలక్ష్మి, క్లబ్ అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు, ఎ.మోహన్, జి.జ్యోతిబసు, డి.శ్రీకాంత్, ఎస్.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

70వ వసంతంలోకి నాగార్జున సాగర్ ప్రాజెక్టు







ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి శనివారంతో 69 వసంతాలు పూర్తయింది. ఈ ప్రాజెక్టుకు భారత తొలిప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 10-12-1955న శంకుస్థాపన చేయగా 1970లో పూర్తయింది. నిర్మాణంలో వేలాది మంది శ్రమజీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు మరువలేనివి. డ్యాం నిర్మాణ దశలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్ కాపర్ అలి నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లో కెల్లా నాగార్జున సాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం గమనార్హం. నాగార్జున సాగర్ సీజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, ఇది 285 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది. 50 ఏళ్లుగా వచ్చిన వరదలకు రిజర్వాయర్లో పూడిక చేరడంతో సాగర్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని 312 టీంఎసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

జవహర్ కెనాల్

కుడి కాల్వకు (జవహర్‌లాల్ నెహ్రూ కెనాల్) ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ కాలువకు 1967 ఆగస్టు 4న అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నీటిని విడుదల చేసి జాతికి అంకితమిచ్చారు. ఈ కాల్వ గుంటూరు, ప్రకాశం జిల్లాలో సుమారు 203 కిలోమీటర్లు ప్రవహిస్తుండగా 11.74 లక్షల ఎకరాలుకు నీరందుతోంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కిలో మీటర్ల పరిధిలోని పొలాలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్ చానల్స్ ద్వారా 14400 కిలోమీటర్ల పరిధిలోని పొలాలకు నీరందుతోంది.

లాల్ బహుదూర్ కెనాల్

ఎడమ కాల్వకు (లాలా బహుదూర్ కెనాల్)కు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ బీమ్ సేన్ సచార్ శంకుస్థాపన చేయగా కుడి కాలువతోపాటే ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న ప్రారంబోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరందుతోంది. 297 కిలోమీటర్ల పరిధిలోని పొలాలకు సాగు నీరు అందుతోంది. దీనికున్న 7 బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కిలోమీటర్ల ఫీల్డ్ ఫీల్డ్ చానల్స్ ద్వారా 9654 కిలోమీటర్ల పరిధిలోని పొలాలను సస్యశ్యామలం చేసోంది. వీటికి తోడు 26 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణా డెల్టా ప్రాంతంలో పంటలు పండుతున్నాయి.

డ్యామ్‌ను సందర్శించిన ఎస్‌ఇ

నాగార్జున సాగర్ డ్యామ్‌ను ఇరిగేషన్ ఎస్ఇ వెంకటరత్నం మంగళవారం సందర్శించారు. మెయిన్ కెనాల్, కుడి, ఎడమ కాల్వల గురించి అధికారులు వివరించారు. అనంతరం సాగర్ క్యాంపు కాలనీ, డౌన్ మార్కెట్ లో రూ.2.6 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఎస్ఇ పరిశీలించారు. ఈఈ రమేష్, డిఈలు మురళీధర్, శ్రీకాంత్, స్వరూపరాణి, జేఈలు సుధాకర్, హిమబిందు, భారతి, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు అబ్దుల్, వై.రమణ పాల్గొన్నారు.

పాఠశాల బస్సుకు తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం

ట్రాలీ లారీ నుండి పక్కకు పడిన భారీ ఉక్కు పరికరం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ శివారులోని సాగర్ శ్రీశైలం హైవే రోడ్డులో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఒరిస్సా నుండి ఉక్కు పరికరాలతో వస్తున్న భారీ ట్రాలీకి ఎదురుగా స్కూల్ బస్సు రావటంతో ట్రాలీ డ్రైవర్ షడన్ బ్రేక్ వేశాడు. ఆ వేగానికి ట్రాలీపై ఉక్కు పరికరాలు జారీ రోడ్డుపై పడ్డాయి. 45 టన్నుల బరువున్న ఆ ఉక్కు పరికాలు పక్కకు పడకుండా ట్రాలీ క్యాబిన్ మీద పడినా డ్రైవర్, క్లీనర్ ప్రణాలకు ప్రమాదం వచ్చేంది. ఆ వేగంలో స్కూల్ బస్సును ఢీ కొట్టిన అందులో వున్న విద్యార్థులకు పెద్ద ప్రమాదమే జరిగివుండేది. హైవే రోడ్డుపై పట్టణ సమీపంలో వేగ నియంత్రణ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రదామాలు జరిగే అవకాశాలు తగ్గుతాయని స్థానికులు అంటున్నారు.

విద్యార్థుల భద్రతే ముఖ్యం : సిఐ

రూల్స్ అతిక్రమించి డ్రైవ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ టి.వెంకటరమణ సూచించారు. పట్టణ స్కూల్ బస్సు డ్రైవర్లకు పోలీస్ స్టేషన్‌లో ఆయన మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. స్కూల్ బస్సులో విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిర్వహించాల్సిన విధి విధానాలను వివరించారు. బస్సులను ఫిట్‌నెస్‌గా ఉంచుకోవాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించొద్దని స్పష్టం చేశారు.

10 సెల్‌ఫోన్లు రికవరీ

వివిధ రకాలుగా సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి 10 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు పట్టణ సిఐ వెంకటరమణ తెలిపారు. వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుదారులకు అందించారు. ఇంకా రికవరీ చేయాల్సిన సెల్ ఫోన్లు వున్నాయని చెప్పారు.

నలుగురికి జరిమానా

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ముగ్గురికి జరిమానా విధించారు. మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకర్ని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ముగ్గురిని ఏజెజెజె కోర్టులో హాజరు పర్చగా బైక్ నడిపిన వ్యక్తికి రూ.2000, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించినట్లు పట్టణ సిఐ వెంకటరమణ తెలిపారు.

లోక్ అదాలత్‌పై సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, సత్తెనపల్లి

ఈనెల 13న స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసులతో గుంటూరు జిల్లా రెండవ అదనపు జిల్లా న్యాయ అధికారి వై.నాగరాజ మంగళవారం సమీక్షించారు. సివిల్ కేసులు సుమారు 200 రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి న్యాయవాదులు సహకరించాలన్నారు. క్రిమినల్ కేసులు కూడా పెద్ద సంఖ్యలో రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. సమీక్షలో మూడవ అదనపు జిల్లా న్యాయ అధికారి సి.హెచ్.వి.ఎన్.శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్, స్థానిక న్యాయాధికారులు మధు స్వామి, లావణ్య, ఆశీర్వాదంపాల్, సలోమి, గాయత్రి, న్యాయవాద సంఘం అధ్యక్షులు గన్నే వెంకట సుబ్బారావు, ఏపీపీ సురేష్, సిఐలు ఫిరోజ్, సిహెచ్. ప్రభాకర్‌రావు, ఎం.వి.సుబ్బారావు, సిహెచ్.లోకనాథం, సత్తెనపల్లిలో స్థానిక న్యాయాధికారులు వి.విజయ్‌కుమార్‌రెడ్డి, తౌషీద్ హుస్సేన్, పి.ప్రియదర్శిని, జె.సృజన్‌కుమార్, న్యాయవాద సంఘ అధ్యక్షులు జి.అజయ్ కుమార్, పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పాత ఆస్పత్రి స్థానంలో తల్లీపిల్లల వైద్యశాల నిర్మాణం కోసం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పాత గవర్నమెంట్ ఆస్పత్రి స్థలంలో తల్లీపిల్లల వైద్యశాల, బ్లడ్ బ్యాంకు నిర్మించాలని తల్లీపిల్లల ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుకు మంగళవారం విన్నవించారు. ఈ ప్రాంతం చెత్తాచెదారాలతో నిండి అసాంఘిక కార్యకలాపాలకు నెలమైందని చెప్పారు. కార్యక్రమంలో జమాల్‌బాషా, పి.రామారావు, ఎన్.శివ, సిహెచ్.కృష్ణమూర్తి, ఎన్.సుబ్బాయమ్మ ఉన్నారు

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఎఎం రెడ్డి ఫార్మసీ విద్యార్థుల ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంని ఎఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం నరసరావుపేట ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి, స్క్రబ్ టైఫస్ వ్యాధిపై కరపత్రాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ టైఫస్ వ్యాధి ప్రస్తుతం శరవేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యవసాయ

ఆధారిత వృత్తుల్లోనివారు, గర్భిణులు, చిన్నపిల్లల్లో ఇది సునాయాసంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు, అధ్యాపకులు డాక్టర్ వెంకట గోపయ్య, సిహెచ్. అజయ్ కుమార్, సాయితేజ, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ వాచర్ల క్రమబద్ధీకరణ వెంటనే చేపట్టాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న ప్లాంటేషన్ వాచర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని వాచర్ల సంఘాలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మంగళగిరి నగరంలోని ఆటో నగర్‌లోని అటవీ శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పి.శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ధామ అంకయ్య, ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2016లో యూనియన్లతో కుదిరిన ఒప్పందం మేరకు ఏడు సంవత్సరాల సేవ పూర్తి చేసిన వాచర్లను 2019 వరకు క్రమబద్ధీ కరించినప్పటికీ, అనంతరం ఈ ప్రక్రియ నిలిచిపోయిందని వారు వెల్లడించారు. ఒకే సంస్థలో, ఒకే విధి నిర్వహణ చేస్తూ కొందరు వాచర్లు క్రమబద్ధీకరణతో అన్ని రకాల ప్రయోజనాలు పొందుతుండగా, మరికొందరు సంవత్సరాలుగా తాత్కాలిక ప్రాతిపదికన వేతనాలు మాత్రమే పొందుతూ కొనసాగడం "చట్టవిరుద్ధమైన శ్రమదోపిడి"గా వారు అభివర్ణించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు కూడా క్రమబద్ధీకరణకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తుచేశారు.తమ రాష్ట్రానికి సమీపంలో ఉన్న తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థలో 2023 జూలై నుండి ఐదు సంవత్సరాల సేవ ఆధారంగా వాచర్లను క్రమబద్ధీకరిస్తున్న విషయాన్ని ఉదాహరణగా చూపిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని వాచర్లు డిమాండ్ చేశారు. ప్రస్తుతం క్రమబద్ధీకరించిన వాచర్లు నెలకు రూ.27,546 వేతనం పొందుతున్నప్పటికీ, తాత్కాలిక వాచర్లకు రోజుకు కేవలం రూ.597 మాత్రమే, అంటే నెలకు రూ.15,522 మాత్రమే అందుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఎలాంటి తేడా లేకున్నప్పటికీ వేతనాల్లో ఉన్న భారీ అసమానతను తొలగించి అందరికీ సమాన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న యూనియన్, యాజమాన్యం ఒప్పందం ఈ నెల డిసెంబర్ 31 తో ముగియనున్న నేపథ్యంలో, రాబోయే కొత్త ఒప్పందంలో ప్లాంటేషన్ వాచర్ల సమస్యలను ప్రాధాన్యంగా చర్చించి అగ్రిమెంట్ కుదుర్చుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

నేడు రైతుల ప్లాట్లకు 'ఈ-లాటరీ'

ప్రజాశక్తి - తుళ్లూరు

భూ సమీకరణలో సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణం కోసం భూములిచ్చిన ఉండవల్లి రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను బుధవారం కేటాయించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి రాయపూడిలోని సి ఆర్ డి ఎ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ - లాటరీలో 14 మంది రైతులకు 22 ప్లాట్లను ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా కేటాయించడం జరుగుతుంది. వీటిలో 14 రెసిడెన్షియల్ ప్లాట్లు కాగా 8 కమర్షియల్ ప్లాట్లు. సంబంధిత రైతులు ఈ- లాటరీ కార్యక్రమానికి హాజరు కావాలని సిఆర్‌డిఎ కమిషనర్ కె కన్నబాబు ఒక ప్రకటనలో కోరారు.

ఆహ్వానపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ స్వర్ణలతాదేవి, తదితరులు

రేపు రేడియో రంజన్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

రేడియో రంజన్ 90.4 ఎఫ్ఎం 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈనెల 11న ఎన్‌జిజిఒ కాలనీలోని సంస్థ ఆవరణలో ఉదయం 11 గంటలకు వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు అందిస్తున్నట్లు కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పి.స్వర్ణలతాదేవి తెలిపారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎఫ్ఎం డైరెక్టర్ సత్యవాణి, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.అనిత, కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్నాద్‌తో కలిసి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాదవి హాజరు అవుతారై అవార్డులు ప్రదానం చేస్తారని స్వర్ణలతాదేవి తెలిపారు. బెస్ట్ మెడికల్ సర్వీస్ అవార్డును డాక్టర్ ఎ.ప్రియంకకు, బెస్ట్ రిలీఫ్ యాక్టివిటీస్ అవార్డును వి.శివరామప్రసాద్‌కు, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును ఎం. సునీత రంగధామ్, పి.అల్లాబక్షులకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.అలాగే బెస్ట్ సర్వీస్ అవార్డు ఇన్ మీడియా నుండి పి.రామభాస్కరరావుకు, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును సిహెచ్ విజయ్ కుమార్‌కు, ఎస్ మాధవి అందించనున్నట్లు వెల్లడించారు. 2017 డిసెంబర్ 11 నుంచి అధికార పూర్వకంగా ప్రారంభించమన్నారు. భారత ప్రభుత్వ టెలికం అనుమతితో ప్రారంభించిన రేడియో రంజన్ గ్రామీణ ప్రాంత వెనుకబడిన వర్గాల సామాజిక సాంఘిక, విద్యా, వైద్య, మహిళా సాధికారిక వంటి అనేక అంశాల్లో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

డిసిసిబి మాజీ చైర్మన్ రాతంశెట్టిపై కేసు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై నల్లపాడు పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదు అయింది. నల్లపాడు సొసైటీలో రూ.22.25 కోట్ల అవకతవకలు జరిగినట్టు సహకార శాఖ అధికారి రామారావు నేతృత్వంలోని విచారణ కమిటీ నిర్ధారించింది. ఈమేరకు సహకార శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డిసిసిబి నల్లపాడు బ్యాంకు శాఖల్లో అక్రమాల్లో భాగస్వాములైన 796 మంది బినామి రైతులపై సివిల్, 186 మందిపై క్రిమినల్, 27 మంది ఉద్యోగులు,అధికారులపై క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని పాలకవర్గం ఇటీవల నిర్ణయం తీసుకుంది. వైసిపి ప్రభుత్వ హయంలో మాజీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు నేతృత్వంలో పలు అక్రమాలు జరిగినట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీంతో సీతారామాంజనేయులు తో పాటు అప్పటి సిఈవో కృష్ణవేణి, డిసిసిబి అధికారి అజయ్‌కుమాంతో పాటు 27 మంది ఉద్యోగులపైనా కేసులు నమోదు అయ్యాయి. నల్లపాడు సిఐ వంశీధర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీధర్

థైరోమేట్స్ తెనాలి క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

డి త్రీ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో డిసీజ్ ఫ్రీ తెనాలి, డోర్ టు డెస్టినేషన్ ప్రాజెక్టులో భాగంగా థైరోమేట్స్ తెనాలి క్లబ్ ప్రారంభించినట్లు డాక్టర్ డి శారద వెల్లడించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం శ్రీధర్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ భరణి ట్లాడుతూ చాలామంది మహిళలు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో వారికి తగిన చికిత్స అందించేందుకు థైరోమేట్స్ క్లబ్ ప్రారంభించినట్లు చెప్పారు. ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, శారీరక వ్యాయామం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ఎం శ్రీధర్ శారద సర్వీస్ సొసైటీ కార్యక్రమాలను అభినందించారు.

విద్యార్థులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ ఆలపాటి

అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్

అనధికార నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో భవన నిర్మాణాల తీరును మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు మంగళవారం పరిశీలించారు. ఇటీవల కాలంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు పట్టణంలో పర్యటించి అనధికార కట్టడాలను పెద్ద మొత్తంలో గుర్తించిన విషయం తెలిసిందే. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు అసంత ప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో కమిషనర్ నేరుగా రంగంలోకి దిగారు. పట్టణంలోని 12, 13 వార్డులలో పర్యటించారు. భవన నిర్మాణాల తీరును, అనధికార కట్టడాలను పరిశీలించారు. సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే పట్టణంలో రక్షిత మంచినీరు సరఫరా, నీటి శాంపిల్స్ సేకరించి, పరీక్షించే విధానాన్ని గమనించారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తుళ్లూరు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి డ్రగ్స్ దుష్ప్రభావాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరుతూ గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సంస్థ సిబ్బంది ఎంఈవో ఎన్ అజయ్ బాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మొబైల్ ఫోన్ వాడకం వలన కలిగే ప్రయోజనాలు, నష్టాలు, సైబర్ నేరాలు పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక బాల యేసు కాలనీలో జరిగిన కార్యక్రమంలో వివరించామని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిబ్బంది ఎంఈవో ద ష్టికి తీసుకొచ్చారు. డ్రగ్స్ దుష్ప్రభావాల గురించి పాఠ్యాంశాల్లో చేర్చే అంశాన్ని పై అధికారులకు తెలియజేస్తామని ఎంఈవో చెప్పారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తెనాలి

సిఐటియు అఖిల భారత మహా సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ మంగళవారం కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, ఆశ కార్యకర్తలతో కలిసి మహాసభల గోడప్రతుల్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 1970 లో సిఐటియు ఏర్పడిందని అప్పటినుంచి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో అఖిలభారత మహాసభలు జరగటం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు ఐదు రోజులు పాటు జరిగే మహాసభలో 2000 మంది పైగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కార్మిక నాయకులు, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని, కనీసం వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ దినసరి కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస పెన్షన్ నెలకు రూ. 9వేలు ఇవ్వాలని మహాసభ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసంశెట్టి వరలక్ష్మి, శుద్ధపల్లి కవిత, పోలిశెట్టి వీర రాఘవ, నిడుమోలు శివకుమారి, కడిమెల రాజ్యలక్ష్మి, కొక్కిలి గడ్డ సునీత, రాక అనురాధ, నెట్టు విజయ కుమారి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం : ఆలపాటి

ప్రజాశక్తి - తెనాలి

కాకుమాను శంకరుని వర్ధంతి సందర్భంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పేదలకు అన్నదానం ప్రారంభించి, వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే 5,6,7 తరగతులు విద్యార్థులు 100 మందికి రూ 2వేల చొప్పున, 8, 9, 10 తరగతులకు చెందిన 75 మంది విద్యార్థులకు రూ.3 వేల చొప్పున, వేద పాఠశాల విద్యార్థులు 25 మందికి రూ 4 వేల చొప్పున చెక్కులను అందజేశారు. అదేవిధంగా గోవాడ బాలకోటేశ్వరస్వామి ఆలయం గోశాలకు రూ 3 లక్షలు, గుంటూరు అన్నదాన సమాజానికి రూ.2 లక్షల చెక్కులను ఎమ్మెల్సీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సత్రం కార్యనిర్వహణాధికారి తమ శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు కాకుమాను శరత్ బాబు, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన రైల్వే లైన్‌ను పరిశీలించిన రైల్వే జీఎం

ప్రజాశక్తి - తెనాలి

సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో కృష్ణా కెనాల్ జంక్షన్ నుండి తెనాలి మీదుగా గూడూరు వరకు నిర్మించిన మూడో రైల్వే లైనును దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రత్యేక రైలులో సాయంత్రం తెనాలి వచ్చారు. విండో ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా జీఎం రైలులోనే ఉండి ట్రాక్‌ను పరిశీలలిస్తూ ప్రయాణించారు. ఇదే రైలులో వచ్చిన విజయవాడ, గుంటూరు డీఆర్‌ఎంలు మోహిత్ సొనాకియా, సుదేష్ణ సేన్ తెనాలిలో దిగిపోయారు. అమృత్ భారత స్టేషన్‌గా ఎంపికైన తెనాలి స్టేషన్ అభివృద్ధి పనులకు రూ. 28 కోట్లు మంజూరవగా వాటికి సంబంధించి జరుగుతున్న గూడ్స షెడ్డు నిర్మణం, స్టేషన్‌లో కాలినడక వంతెనలు, ఇతర పనులను విజయవాడ డీఆర్‌ఎం మోహిత్ సొనాకియా అధికారుల బందంతో పరిశీలించారు. స్టేషన్ మేనేజర్ టీవీ రమణకు పలు సూచనలు చేశారు.

ఐక్య ఉద్యమాలకు పునరంకితం కావాలి

ఎఐఎఫ్‌టియు(న్యూ) జాతీయ కార్యదర్శి షాహీ

ప్రజాశక్తి-గుంటూరు : కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాలకు పునరంకితం కావాలని ఏఐఎఫ్‌టియు (న్యూ) జాతీయ కార్యదర్శి పి.కె.షాహీ పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర మహాసభలలో భాగంగా అరండల్‌పేట వైన్‌డీలర్స్ అసోసియేషన్ హాలులో మంగళవారం నిర్వహించిన ప్రతినిధుల సభ ముగిసింది. గణేష్ పాండా, వీరయ్య, వెంకట్రావు అధ్యక్షవర్గంగా వ్యవహరించిన మహాసభలో పికె.షాహీ మాట్లాడుతూ కార్మికవర్గపు కర్తవ్యం కేవలం తమ వేతనాల పెంపు కోసం మాత్రమే పోరాడడం కాదని, శ్రమ దోపిడిని అంతం చేసే విధంగా శ్రామికవర్గ రాజ్యాన్ని స్థాపించడం కోసం కార్మిక వర్గంలో రాజకీయ చైతన్యాన్ని కల్పించడానికి ఏఐఎఫ్టీయూ (న్యూ) కృషి చేస్తుందని తెలియజేశారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ పద్ధతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించింది. అనంతరం గణేష్ పాండా అధ్యక్షునిగా, జె.కిషోర్‌బాబు కార్యదర్శిగా, డివిఎన్ స్వామి కోశాధికారిగా, మరో 9 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. సభలో రాష్ట్ర నాయకులు ఎం.ఎస్.శాంతి, అప్పారావు, సి.విజయ, భాస్కర్, దివి కుమార్ తదితరులు ప్రసంగించారు.

అనధికార కూరగాయల వ్యాపారులపై చర్యలు

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో అనధికార హోల్‌సేల్ కూరగాయల వ్యాపారాలకు అనుమతులు లేవని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నందివెలుగు రోడ్‌లోని కొల్లి శారద హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ఎదుట రోడ్డుపై జరుగుతున్న అనధికారిక కూరగాయల హోల్‌సేల్ విక్రయాలను కమిషనర్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత అనుమతులు లేకుండా, అనధికారికంగా, అత్యంత రద్దీగా ఉండే రోడ్‌పై హెూల్ సేల్ కూరగాయల విక్రయాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే కొల్లి శారద హెూల్ సేల్ మార్కెట్‌ల్లో టెండర్ ద్వారా షాప్‌లు దక్కించుకున్న వారు రోడ్ల మీద జరుగుతున్న అనధికార వ్యాపారాల వలన తాము తీవ్రంగా నష్ట పోతున్నామని పలు దఫాలుగా ఫిర్యాదులు చేశారన్నారు. ప్రతిరోజు రాత్రి సమయంలో పట్టణ ప్రణాళిక, రెవెన్యూ అధికారులు అనధికార వ్యాపారాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తారన్నారు. కొల్లి శారద మార్కెట్‌కి రోడ్ వైపుగా ఉన్న దుకాణాలను కూడా స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ కళ్యాణరావు, హనీఫ్, ఆర్‌ఓ సాదిక్ భాష ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిఇఒలు బదిలీ..

గుంటూరు, పల్నాడు నూతన డిఇఒలుగా సలీం బాషా, రామారావు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, పల్నాడు జిల్లాల విద్యాశాఖ అధికారులు బదిలీ అయ్యారు. ఈమేరకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు డిఇఒ సి.వి.రేణుకను ప్రకాశం జిల్లా డిఇఒగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా అంగలూరు డైట్ ప్రిన్సిపాల్ షేక్.సలీం భాషా గుంటూరు డిఇఒగా నియమించారు. అదేవిధంగా కృష్ణాజిల్లా డిఇఒగా ఉన్న పి.వి.జె. రామారావును బోయపాలెం డైట్ కాలేజి ప్రిన్సిపాల్‌గా నియమించి, పల్నాడు డిఇఒగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం ఈబాధ్యతల్లో ఉన్న ఎల్.చంద్రకళను అంగ లూరు డైట్ కాలేజి ప్రిన్సిపాల్‌గా, ఎన్‌టిఆర్ జిల్లా డిఇఒగా బదిలీ చేశారు. కాగా హఠాత్తుగా డిఇఒల బదిలీలు పాఠశాల విద్యాశాఖలో చర్చనీయాంశం అయ్యాయి. గుంటూరు, పల్నాడుతోపాటు, పలు జిల్లాల డిఇఒలను బదిలీ చేశారు. దాదాపు సంవత్సరం సర్వీసుతోనే డిఇఒలను మళ్లీ బదిలీ చేయటంపై ఉపాధ్యాయులకు అంతు చిక్కట్లేదు. ఒక వైపు ప్రస్తుతం టెట్ పరీక్షలు జరుగుతున్నాయి, మార్చిలో పదో తరగతి పరీక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిఇఒల బదిలీలు చేపట్టటం విమర్శలకు తావిస్తుంది.

రెండవ విడత ల్యాండ్‌పూలింగ్‌కు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

రెండవ విడత ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విధివిధానాల పట్ల పూర్తి అవగాహన కలిగి రైతులకు వివరించాలని ఆదేశించారు. ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించిందని తదనుగుణంగా భూసేకరణ జరుగుతుందని అన్నారు. గ్రామ సభలు నిర్వహించటానికి ముందుగా తేదీలను తెలియజేయాలని సూచించారు. వక్ఫ్ భూములను గూర్చి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ వక్ఫ్ భూముల వివరాలను సమర్పించాలన్నారు. వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు భరోసా కల్పిస్తాం : ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో మహిళలకు అన్ని విషయాల్లో తాము తగిన భరోసా ఇస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో మహిళల నుంచి ప్రతి వారం స్వీకరించే రీతిలోనే సమస్యలపై వినతులను స్వీకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక సమస్యలతో వినతులు ఆమెకు అందజేశారు. 60 ఏళ్ల దాటిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రెండేళ్ళుగా పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించడం లేదని పలువురు వినతులు సమర్పించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఇబ్బందులు, ఈవ్ టీజింగ్ సమస్యలు, ప్రాంతీయ అభివద్ధి అవసరాలు, ఉద్యోగ కల్పన, మహిళా ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన అంశాలపై ఎక్కువగా ఆమెకు వినతులు అందించారు. ప్రభుత్వ విధాన పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఇతర సమస్యలను డీటైల్డ్‌గా ఆన్ లైన్ లో నమోదు చేసి, ఫాలోఅప్ చేస్తూ పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రతి మహిళకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను అండగా ఉంటానని, మహిళలకు తాను ఉన్నాననే భరోసా కల్పించడమే తన లక్ష్యమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి బాధలు, ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవించేందుకు మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కరయ్యే వరకు తాను శ్రమిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

వికలాంగుల గృహాలకు అర్హుల జాబితా తయారు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : వికలాంగుల గృహాల మంజూరుకు అర్హుల జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల గహాలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హుల జాబితా తయారు చేయాలని, అందులో వారి ఆధార్ చిరునామా, జాబ్ కార్డు తదితర వివరాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైతే ఆధార్ చిరునామా మార్పు చేయాల్సి ఉంటుందని, అందుకు వారి సంసిద్ధతను తెలుసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన వారిని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఇన్‌ఛార్జ్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గాభాయి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ 91 దరఖాస్తులు అందగా వాటిలో జిల్లాలో ఆధార్ కలిగిన వారు 72 మంది ఉన్నారని, 19 మంది ఇతర జిల్లాలకు చెందినవారు ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. ఇవి కాకుండా మరో 12 దరఖాస్తులు అందాయన్నారు. మొత్తం దరఖాస్తుల వివరాలు పూర్తిగా పరిశీలించాల్సి ఉందని, ఈ నెల 11వ తేదీన సమావేశాన్ని నిర్వహించి పూర్తిస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. గహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ పిఎం గ్రామీణ క్రింద మంజూరు చేయుటకు జాబ్ కార్డు అవసరం ఉందని వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

సిలంబం పోటీల్లో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు: సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టిజెపిఎస్ కాలేజిలో నిర్వహించిన 2వ సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్‌లో కెఎల్‌పి స్కూల్ విద్యార్థులు పి.తేజస్వర్, మేకల మోక్షిత్, బీష్మ, యుధిష్టర మొదటి బహుమతి సాధించారని పాఠశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయా విద్యార్థులను, కోచ్‌లు వెంకటసాయి, కాశీనాద్‌లను అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయం సాధించిన విద్యార్థులతో స్కూల్ సెక్రెటరీ

జిజిహెచ్ వైద్య సేవలు మెరుగుపడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు ఆదర్శవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జి.జి.హెచ్, గనులు భూగర్భ శాఖలపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీజీహెచ్‌కు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, అంతే స్థాయిలో వైద్యసేవలు అందించి ప్రజలకు చేరువ కావలసిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో వైద్య సేవలు పట్ల పలు ఆరోపణ రావడం బాధాకరమని ఆమె పేర్కొంటూ ఆసుపత్రి పేరు ప్రఖ్యాతులు ఇనుమడించుటకు అందులో పని చేస్తున్న ప్రతి వైద్యుడు, సిబ్బంది కృషి చేయాలన్నారు. రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సరైన సమయంలో వైద్యం అందకపోవడం, అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలుపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. సంపూర్ణమైన మార్పులు రావలసిన అవసరం ఉందని ఇందుకు పటిష్టమైనటువంటి పర్యవేక్షణ చేయాలన్నారు. వసతి, భోజన సౌకర్యాలు మెరుగుపడాలని చెప్పారు. అవసరమైన అన్ని మందులు సిద్ధంగా ఉండాలని, మెరుగైన వైద్యం అందించుటకు వైద్యులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. స్క్రబ్ టైఫస్ ఫీవర్లు వివిధ ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నయని వీటిపట్ల జిజిహెచ్ పూర్తి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ మంచి వైద్యం అందించుటకు వైద్యులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ రవాణా జరగడం, తవ్వకాలు జరగడం వంటి అంశాలను వివిధ మీడియాలో వస్తున్నాయని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ జరగరాదని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న క్వారీలు తదితర అంశాలపై సంపూర్ణ నివేదికను సమర్పించాలని ఆమె ఆదేశించారు. అక్రమ రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీజ్ చేయాలని ఆదేశించారు. తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలో బండరాళ్ల దొర్లుకుంటూ రావడం పట్ల కలెక్టర్ గనుల శాఖ అధికారులను ప్రశ్నిస్తూ అటువంటి వాటిపై తీసుకున్న చర్యలను అడిగారు. సమావేశంలో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, గనులు భూగర్భ శాఖ ఉపసంచాలకులు పాల్గొన్నారు.

21న పల్స్ పోలియో కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 5 ఏళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, సంచార జాతులు, తదితర వర్గాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, వివిధ కూడళ్లలో పోలియో శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీ, విద్యా శాఖ, మున్సిపల్, డిఆర్‌డిఎ, మెప్మా, సంక్షేమ శాఖలు, సచివాలయ సిబ్బంది తదితర శాఖలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం, సమన్వయం అవసరమని అన్నారు. డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 22.46 లక్షల జనాభా అంచనా ఉందని ఇందులో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు 2,14,981 మంది ఉన్నారని తెలిపారు. 784 రిస్క్ ప్రాంతాలు గుర్తించామని, 958 పోలియో బూత్‌లు, 16 ట్రాన్సిట్ పాయింట్లు, 6 బఫర్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఏ.శ్రావణబాబు, డీసీఎం హెచ్‌ఓ రంగారావు, అడిషనల్ డీఎం హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ డాక్టర్ అన్నపూర్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బిపిఎస్ స్కీమ్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్), లే అవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్), మీడియా డివైజ్ డిస్‌ప్లే స్కీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ఉపయోకరంగా ఉండేలా బిపిఎస్, ఎల్ఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్‌ప్లే డివైసెస్ రూల్స్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. దీని ప్రకారం 1985 నుండి ఈ ఏడాది ఆగస్ట్ 31వ తేదీ లోపు జిఎంసి నుండి అనుమతి లేకుండా, ప్లాన్‌కు భిన్నంగా నిర్మించిన భవనాలను రెగ్యులరైజ్ చేసుకోవచ్చన్నారు. బిపిఎస్ పరిధిలోకి వచ్చే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గడువు తర్వాత రెగ్యులరైజ్ చేసుకోని భవనాలపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. సర్వేలో ప్రస్తుతానికి 1145 అనధికార భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చామని చెప్పారు. అలాగే అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లు కూడా నిర్దేశిత మార్గదర్శకాల మేరకు రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. మీడియా డిస్‌ప్లే డివైజ్‌ల మార్గదర్శకాలపై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ 2025 మేరకు నగరంలోని ప్రతి యాడ్ ఏజన్సీ జిఎంసిలో రిజిస్టర్ చేసుకొని లైసెన్స్ పొందాలన్నారు. హోర్డింగ్‌లు ఏర్పాటు చేసిన భవనాలకు స్ట్రక్చరల్ స్టెబిలిటి సర్టిఫికెట్ తప్పనిసరన్నారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్స్ అంటించడం, బ్యానర్లు నిషేధమని, ఏమైనా బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జిఎంసికి నిర్దేశిత చలాన చెల్లించాల్సి ఉంటుందని, వాటిపై తప్పనిసరిగా ప్రింటర్, ప్రింటింగ్ ప్రెస్, ముద్రించిన కాపీలు, అనుమతి కాపీ ముద్రించాలన్నారు. విద్యుత్ లైన్‌లు, రైల్వే లైన్లు, ప్రజలకు అసౌకర్యంగా ఉండే ప్రాంతాల్లో హోర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు లేవన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు మాదాల నారాయణస్వామి

ప్రజాశక్తి-గుంటూరు

ఆదర్శ కమ్యూనిస్టు, మాజీ పార్లమెంట్ సభ్యుడు మాదాల నారాయణ స్వామి ఆశయ సాధనకు కృషి చేయాలని నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ అన్నారు. నారాయణస్వామి వర్ధంతి సభ మంగళవారం రెవెన్యూ భవన్‌లో నిర్వహిం చారు. సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రతినిధి పి.ప్రసాద్ మాట్లాడుతూ మోడీ దేశ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా దేశ సంపద నులను కార్పొరేట్ శక్తులు దోచిపెడుతున్నాడని కార్మిక చట్టాలను మార్చి పారిశ్రామిక పెట్టుబడి దారులకు కార్మికులను కట్టు బానిసలను చేస్తున్నాడని, వ్యవసాయాన్ని కార్పొరేట్లు కట్టబెడుతున్నాడని వీటికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా కార్యదర్శి విష్ణు అధ్యక్షతన జరిగిన సభలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.గంగాభవాని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కె.పోలారి, ఎం.వినోద, మేకల ప్రసాద్, వేల్పూరి నరసింహారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ విద్యా సంస్థల సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు దృఢసంకల్పంతో రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కుల సాధనకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రెజరర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఆర్ విద్యా సంస్థల ఎజిఎం జి.రాజేంద్రప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, అప్పిరెడ్డి, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావును అభినందిస్తున్న అసోసియేషన్ నాయకులు